గోలకొండ పత్రిక

1035౦5

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౧౧ శనివారము. (౨౪ జూన్ ౧౯౨౭) { సం॥ ౧౫.

హిందూసంఘ సంస్కార మహాసభ

ఈ జూను ౧౨-౧౩ తేదీలలో జరిగిన హిందూసంఘ సంస్కార మహాసభ మొత్తముమీద జయప్రదముగా జరిగెననుట నిస్సందేహము. దీనికి జనుల యుత్సాహమే ముఖ్యకారణము. ప్రతినిధులచేతను ప్రేక్షకులచేతను, సభ క్రిక్కిరిసి యుండెను. సంఘ సంస్కారమునెడ యభిలాషము మన హిందూజాతిలో గలిగిన చలనమును, ప్రబోధమును స్పష్టముగా వెల్లడి చేయుచున్నది. వాదోపవాదములకు తావొసంగు పునర్వివాహమువంటి క్లిష్ట సమస్యను శాంతభావముతో చర్చించుటయు, బాలవితంతువుల వివాహములను శాస్త్రసమ్మతములని యంగీకరించుటయు, శుభసూచకములై, భావిహిందూ సంఘాభివృద్ధిని సూచించుచున్నది.

సభను జయప్రదముగా సమాప్తము నొందించిన యధ్యక్షులు శ్రీయుత నటరాజన్ గారెంతయు కొనియాడదగియున్నారు. వీరు తమ యుపన్యాసములో వచించినట్లుల శ్రీమాన్ రామచంద్ర నాయకుగారి చాణక్య చర్య కార్యమును తొందరగా సమాప్తము నొందించినది. ఏదైన నిది యుద్యమముగా నుండెను. మొత్తముమీద సభ జయప్రదముగా జరుగుట శుభావహము.

ఆంధ్రులు

ఆంధ్రులు తమ రాబోవు సభలో ప్రాముఖ్యత వహించి యుండిరి. పీఠాధిపతులైన మహారాష్ట్ర సోదరులచే కొండిచేయుండెను. అక్కడక్కడ గూర్చొనియుండిన యాంధ్రులు ప్రేక్షకులవలె యుండిన దగినంత మంది రాయుండుటను ప్రతియాంధ్రుడు సిగ్గుచేత తలవంచుకొనవలసియున్నది. ఎనిమిది జిల్లాలలో ఇరువది లక్షల యాంధ్రులు నివసించుచుండ, ఈ మహాసభ యాంధ్ర భూమిలోనున్న హైదరాబాదులో జరుగుచుండ, యాంధ్రులు మచ్చుకకు మాత్రమే సభలో గన్పడుట యాంధ్ర సంఘముయొక్క వెనుకబాటును, మాంద్యమును వెల్లడిచేయుచున్నది. మహారాష్ట్రముయొక్క పట్టణములనుండియూ ప్రతినిధులు, ప్రేక్షకులు వచ్చియుండిరి. ఈ యాన్య పల్లెలనుండి వచ్చిన వారిలో గొందరు తమ మాతృభాషలో యుపన్యసించినపుడు వారికి కలిగిన సంతోషమును, ఆంధ్రములో మాట్లాడుట కొకడైనా దిక్కులేకపోవుటవలన గలిగిన విచారమును మరువజాలము.

శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసమాంబగారికి తగినంత యవకాశమివ్వక, వారి యుపన్యాసమునాపివేసి యుత్సాహభంగము గావించిన రామచంద్రనాయకు గారిని గొనియాడవలసినదే ఆంధ్రులకు వ్యాక్షమాన, జాత్యభిమానములుండినగద వారు గొనియాడగలుగుదురు. లక్ష్మీనరసమాంబగారి కవకాశ మొసగుడని యనుటకొక యాంధ్రుని నోరైనను గదలలేదు. ౫౦-౬౦ సంవత్సరముల క్రింద యీ సభ విశేషప్రసిద్ధి యొందుటలో సమావేశమై యప్పటికొక యాంధ్రుడు వేదికలో నుపన్యసింపబోగా మన మహారాష్ట్ర సోదరులు నితాంత కరతాళధ్వానములచే యూతగావించి కొట్టిరి. అట్టి ఎవ్విన భావము వారికి బోలేదనుట నిశ్చయము. లేనిచో వీమసలేకపోయినను భోంస్లేగారితో యొసగబడిన యవకాశములో నాల్గవ పాలైనను శ్రీమతి లక్ష్మీనరసమాంబ గారి కొసగబడియుండును.

ఇట్టిసభలలో తాము పదులకొలదియుండినప్పుడే గౌరవింపబడెదరని యాంధ్రసోదరులు గమనింపవలెను. లేనిచో, కన్నెత్తు ప్రేక్షకులవలె ద్వారంచనలెనుగాని కార్యనిర్వహణములో పాల్గొనుట మిక్కిలి యసంభవము. గౌరవనీయులగు మాడపాటి హనుమంతరావు పంతులుగారో, బూర్గుల రామకృష్ణరావుగారో సభా కార్యక్రమములో పాల్గొనుటవలన ఆంధ్రులకు గౌరవ ప్రాముఖ్యత గాని వారి యభివృద్ధిగాని కాజాలదు. ఎంతవరకాంధ్రులు తమ సంఘబలమును కేంద్రీకరించి ఆంధ్రోద్యమమును చక్కగా నడపరో, యంతవరకాంధ్రేతర సోదరులు గౌరవమున్నవారు పాత్రులు కాజాలరు. సభలలో నితరులచే యగౌరవింపబడుదురు. ఎక్కడ యాంధ్రుల సంఘబలము లేదో, యక్కడ యాంధ్రులకుగాని వారి భాషకుగాని గౌరవము లేదని యెరుగవలయును.

ఆంధ్రసంఘము యొక్క వ్యక్తిత్వమునకు గౌరవము లేని యీ సభలో, మ. రా. మాడపాటి హనుమంతరావుగారు ఇరువది లక్షల యాంధ్రుల ప్రాతినిధ్యము వహించియున్నారనుట గొంతవరకు హాస్యాస్పదము కాకమానదు. రావుగారు ఇరువది లక్షల యాంధ్రుల ప్రతినిధులు గాకపోయినను, వారు వెల్లడిచేసిన యభిప్రాయములతో నాంధ్రులొక మేరకు ఏకీభవించెదరుగాక, వారి యభిప్రాయము నాంధ్రులకు, ఆంధ్రభాషకు గౌరవము లేదు, ఆంధ్రనాయకులకు గౌరవముండ జాలదని నామనవి.

ఆంధ్ర ప్రముఖులు, ఈ కాన్ఫరెన్సులలో, అభాగులతో యాజ్ఞను పాలించుటకన్న, ఆంధ్రజన కేంద్రసంఘమును స్థాపించి యాంధ్రోద్యమ ప్రచారము గావించి, యాంధ్రులను జాగరూకులుగా జేయుట యిప్పుడు మన ప్రథమ కర్తవ్యమని మనవిచేయుచున్నాను.)

ఒక ఆంధ్రుడు.



హాస్యలత

పత్రికా సంపాదకుడు — [illegible] ౧౦ [illegible] చాల [illegible]

[illegible] — [illegible]

[illegible] — పత్రికలో [illegible] కాని మరి [illegible] అద్దము [illegible] బాగుండినది

[illegible] — [illegible] ఆశ్చర్యము [illegible] చూచుచున్నదా

[illegible] — [illegible]

[illegible] — [illegible]

రామయ్య — రాదండీ [illegible]. వానికి యిలాంటి భేదభావములు లేవు లోకులు ఇవి తెలిసికొని [illegible] అంటారు. లోకుల కేమి కాకులు గదా.

వెంకయ్య — బ్రాహ్మణ మునులు గడ్డము లెందుకు పెంచినారు

రంగయ్య — పాపము వారికి అడవులలో మంగలివాండ్లు దొరకలేదు

వెంకయ్య — క్షౌరము చేసికొనుటకే మంగలివారే కావలయునా! కత్తులు లేకుండెనా గొరుగుకొనుటకు

రంగయ్య — ఇప్పటివలె సేఫ్టీ రేజర్లు ఆకాలమునందు లేకుండెను [illegible] గడ్డము గొరుగుకొనుటకు

మొదటివాడు — ఈ కాలంలో మంచి [illegible]

రెండవవాడు — [illegible]

మొ. వా — [illegible] చాలడబ్బు సంపాదించవచ్చునుగదా

రెం. వా — అకాలంపోయింది. ఇప్పుడున్నవారు సంపాదించినదంతా [illegible] వారికే [illegible]

భర్త — సంస్కార [illegible] చాల అయిష్టం.

భార్య — [illegible] విడువలేదా

భర్త — అన్నివిషయాలు [illegible] కాని స్త్రీ స్వాతంత్ర్యమునకు [illegible]

భార్య — ఇప్పుడు [illegible] స్త్రీలకు [illegible]

భర్త — స్త్రీలను [illegible], ఉపన్యాస [illegible], [illegible] తిరుగులాడుతారు [illegible]

[illegible] — [illegible] అసలు [illegible]

[illegible] — [illegible] వెలుపలికి [illegible]

వివిధ విషయములు

ఫార్వర్డు ఏజన్సీ కార్యాలయము సోదా చూచుట.

౧౯-౬ జూలై నాడు దయాగంజు రోడ్డునగల ఫార్వర్డు ఏజన్సీ ఆఫీసును పోలీసు రక్షక శాఖవారు సోదా జూచిరి. ఏమియు కనుపడలేదు. పిదప శ్రీయుత సురేంద్ర కుమార దాసు గారిని అరెష్టు చేసిరి.

బ్రిటనునందు సూర్య గ్రహణము

బ్రిటను నందు ప్రజలు యీ వారాంతమందు సూర్య గ్రహణమును చూచుటకై చాల యుత్సాహ పూరితులై యున్నారు. ౧౯౨౭ వ సంవత్సరమున గ్రహణము చూచియుండిరి. మరల ౧౯౯౯ వ సంవత్సరము వరకు చూచెదరు. చాలకాలము నిమిషములవరకు దేశము, ఎల్లెడల చీకటి వ్యాపించును. జ్యోతిశ్శాస్త్రజ్ఞులు ఆ సమయమున శాస్త్రీయముగ శాస్త్రానుసారము పరిశోధన జేయుదురు. సర్ ఫ్రాంకుడైసన్ జ్యోతిశ్శాస్త్రజ్ఞులు యూరప్ పైకి పోయి వీక్షించనున్నారు. వీరికి రెండు ఓడలు శాస్త్రీయ పనిముట్లు పంపబడినవి. సార్వ జనిక సంఘమునకు ప్రొఫెసర్ నిహాల్ గారు అధ్యక్షులుగా నున్నారు. ప్రజలు దర్శించుటకు మంచి సౌకర్యములు చేయబడినవి. కాని వారికి పోటీగా పెనుగాలి వీచుచున్నది.

మానవుడా? వానరుడా?

ఒక యువకుడు వానర చేష్టలు గలవాడు బొంబాయికి వచ్చియున్నాడు.

ఇతని వయస్సు ౨౫ సంవత్సరములు. అడవిలో జన్మించాడని కొందరు. ఇతని పేరు జాక్ అర్నాల్డ్. ఇతడు పుట్టిన సంగతి యెవ్వరికిని తెలియదు. తల్లిదండ్రులెవరో తెలియదు. కోతి చేష్టలు చేయగలడు. కొన్ని చేష్టలు చేయుచుండును. ఈ యువకునికి మానవత్వము కొంచెముగా కలదు. ఇతడు బిరదములు గలవాడు. శరీరమంతయు నల్లని వెంట్రుకలచే నిండియున్నది. తలపై జుట్టు చాల చిన్నదిగా నున్నది. మామూలుగా కోతివలె నడచును.

ఈ విచిత్రమును హిందూ దేశములోని తోడేలు సాకిన పిల్లల మాదిరిగా నున్నది. ఇతనిని చూపించి గాడు యువకుని కొలచి నోటికి నోరు కట్టి బంధితునిగా జేసి యున్నాడు.

ఇతడు మానవత్వము గోల్పోవుటకు కారణము తండ్రి యని ఊహించి అనుకొనుచున్నారు.

జపానువారి మాతృపూజ

మే ౧౦ వ తేదినాడు కోట్లకొలది పురుషులు స్త్రీలు బాలురు ,,మాతృదినము'' సందర్భమున ఎర్రని అకుపచ్చ పుష్పముల ధరించి సజీవులుగనున్నవారిని మృతులైనవారిని గౌరవించిరి. ఇయ్యది అమెరికా దేశమందు ప్రథమమున ౧౯౦౭ లేక ౧౯౦౮ వ సంవత్సరమునందే యాచరింపబడినది. జపానునందు ౧౯౩౨ సంవత్సరమున ప్రారంభింప బడినదట.

సత్యాగ్రహము

గణపతి అయ్యర్ గారు మహమ్మదు సాలిము అను వారు గూడి మధురలో కత్తులు బట్టుకొని బాజా రులయందు తిరిగిరి. తదనంతరము వారిరువురు పోలీసువారిచేత పట్టుబడిరి. సమావేశముపై పోటీ ప్రభుత్వమును స్థాపించ వలెనని యుపన్యసించిరి. ప్రతిదిన మిటులనే సమావేశము గావలెనని ప్రకటించిరి. పోలీసువారి చర్య జూచుచు కిమ్మనకుండిరి.

అస్పృశ్యతా నివారణ

పండిత మాలవ్యాగారు మహాత్మ గాంధీగారు మూడువారములలో కలసిగూడి ప్రచారము చేయుటకు నిర్ణయించు కొన్నారు. ప్రస్తుతము వీరు మైసూరులో నున్నారు. మాలవ్యాగారు మహారాజ గురువుగారైన పరకాల స్వామి మొదలగు పూర్వాచార్యులకు వేదములయందు అస్పృశ్యత లేదని ప్రమాణముల జూపించిరి. ప్రతి పక్షుల ప్రమాణము లన్నియు ఖండింపబడెను. పంచమ జాతి యుద్ధరణ చేయుట భారతీయుల కర్తవ్యమని యుపదేశించిరి. గురూజీ యిట్లు కంగారించిరి.

భారత మహిళా విశ్వ విద్యాలయము

బొంబాయిలో పట్టప్రదానోత్సవమున సభాపతి మంత్రి, ఓకరికి, ఎం ఏ అయిన గుజరాతు, ఏ ఏ పట్టము లొసగబడినవి. సర్. రంగనాధ నాయుడుగారు, భారతదేశ భాష, ఉన్నతమైన గ్రంధములను, పారసీ భాషలని మనుష్యుల మనశ్శుద్ధి చేయుటకు చాల వరకు మాతృభాషయే సహాయపడు చున్నది. విద్యా వ్యాప్తి ఫలమును బొందకోరువారు ప్రప్రథమమున మాతృభాషయే ఎరుగవలెను. ప్రతి కాలేజి పుత్రికము దేశ భాషయందుండుటచే భారతీయుల వలన మిగుల పవిత్రముగా పరిగణింప బడుచున్నదని యుపన్యసించుచు, భారత, విజ్ఞాన, సంపదాభివృద్ధికొరకు సాహిత్య భాషగూడ సేవ యవసరమనియు, విద్యావిహీనలగు వితంతు స్త్రీలకు విద్యాభివృద్ధి మార్గములగు జూపుము వారియొక్క సాధన ప్రయత్నములకే యుక్తము సుగుణములచే గావింప బడినదని ఆశీర్వదించిరి.

నీగ్రోల వధ

అమెరికాలో పోలీసువారి వశమందున్న ముగ్గురు నీగ్రోలపై తెల్లవారు ఖైదులో జలి పంటకొట్టి చంపిరి. ఇది అనాగరిక అసుర కృత్యముగాక మరేమి!

ఖాదీ ప్రదర్శనము

బెంగుళూరునందు జూలై మూడవ తేదివాడు ౧౯ దక్షిణ హిందూదేశ ఖాదీ ప్రదర్శనము జరుగును. ప్రదర్శనము తెరచుటకై మహాత్మ గాంధీగారు సమ్మతించి యున్నారు.

మైసూరు ప్రభుత్వమువారు హిందూదేశ అంతు కొరకై సంఘము ఖర్చులకై రు. ౫౧౦ లను మంజూరి చేసి యున్నారు.

అన్ని ప్రాంతములనుండి నేతకారులను ఆహ్వానింపబడిరి.

పటుకొహాలి సత్యాగ్రహము

ఈ సత్యాగ్రహము మహోద్రిక్తముగా జరుగుచున్నది. తేది ౨౧ జూలై వరకు మొత్తము ౧౯౯ దినములయినవి. మొత్తము అరెష్టు చేయబడిన స్వచ్ఛంద సేవకుల సంఖ్య ౯౯౨.

ఇండియా కార్యాలయము

లార్డు వింటర్టన్ గారు లండను లోని ,,నూతన హిందూదేశ కార్యాలయము'' నను వ్యాసము ఇండియా గవర్నమెంటువారి దరింప వలయునని సూచిరి.

ముస్లిమ్ ఔట్‌లుక్ సంపాదకులు

పై పత్రిక సంపాదకులకును ప్రకాశకులకును పంజాబు హైకోర్టువారు ఆరుమాసముల శిక్షయు రు. ౫౦౦ జరిమానయు, విధించినారు. మరియు రంగీలా రసూల్ వ్యాజ్యమునందు కోర్టు తీర్పును విమర్శించి నందులకు రు. ౧౦౦౦ జుర్మాన చేయబడినది. జుర్మాన చెల్లించని యెడల సంపాదకులుగారికి ఆరు నెలల శిక్ష పెంచబడును. ప్రకాశకులు గారికి మూడు మాసములు పెంచబడును.

నానా జాతి సమితి

బిట్టను ప్రభుత్వ ప్రతినిధుల మహా సభ సర్. సి. పి. రామస్వామి అయ్యరుగారు భారత దేశ ప్రతినిధులుగా నియమింపబడిరి. సర్ ఎన్ని హోగుయారు, సర్ బి కె మల్లికగారు, సర్ ఖల్ల హాస్సేనుగారు సహాయ ప్రతినిధులుగా నియమింప బడిరి.

బ్రిటిష్ కార్మిక నాయకుని పర్యటనము

బ్రిటిషు కార్మిక నాయకుడగు ప్రాట్ గారు ౧౯ వ జూలై నాడు బొంబాయి చేరి ౨౦ వ జూలై నాడు సబర్మతి ఆశ్రమమును దర్శించిరి. గుజరాతులోని విద్యాపీఠమునకు వెళ్ళి ప్రొఫెసరుల విద్యార్థుల గుంపులో మాట్లాడిరి.

కలకత్తా నగరమందు దాసీ బాలిక ఆత్మహత్య

ఒకనాటి పత్రికయందు పేరుగల గోశదాసి కన్యకను యొక్క యజమానురాలైన అచటి యమ్మమ్మ అదిచెను. తర్వాత ఆమె తనను మందలించుటకు పంచిపెట్టినట తన ప్రవర్తన మానుకొనక ఆత్మహత్య గావించుకొనెను. ఆ బాలిక ఆత్మహత్య చేసుకొనుటకు పూర్వము తమయజమానికొక ఉత్తరమును వ్రాసిపెట్టెను. ఉత్తరములో తానొక బ్రాహ్మణ కన్యకనియు, తనకు పది సంవత్సరముల వయస్సు వచ్చినప్పుడు అనుపమ గుంట భాతనియు, అమ్మమ్మ తనను ఇంటి నుండి తరిమివేసెననియు, పనియందున చేయుటకు ప్రేమ రక్షణలేకుండెననియు, కొంతకాలము తర్వాత తన వద్దకు తిరిగివచ్చి మతము బయటపెట్టెననియు, దాని వలన ఆ గొప్పకొనక ఆత్మహత్య గావించుకొంటిననియు, దీనివలన తనవంటి దాసి బాలికల సంరక్షకులు యొట్టి అపాయకరమైన పనులను మానవలెనని కోరుచు వ్రాసినది.

హైదరాబాదు ఆదిహిందూ పాఠశాలల సందర్శన అభిప్రాయములు

వి. యస్. గోవిందగారు ఈ పాఠశాలను దర్శించి వ్రాసిన అభిప్రాయము మొదలగునవి —

నేనుయుదయము పాఠశాలను దర్శించితిని. బాలురును, బాలికలును సంతోషముగా నుండి యున్నారు. ఉపాధ్యాయులు తమ పనిని శ్రద్ధతో చేయుచున్నారు. సోదర భాగ్యరెడ్డిగారును, వారి స్వజాతీయులును, సంఘమును, దేశమును, ఉద్ధరించుటకు ఘనముగ కార్యము నెరవేర్చు చున్నందులకు నేను గర్వపడుచున్నాను. వీరి కార్యకలాపములు మరికొన్ని పెరుగుచున్న కొలది కొందరిలోనైనా ఈ అస్పృశ్యతా కళంకము పోగలదు. ఈ పాఠశాలకు సహాయము చేయ వలయునని కోరుచున్నాను. ఈ సంస్థ దినదినాభివృద్ధి గాంచుగాక!

శ్రీమతి సరళాదేవిగారు దిగువ అభిప్రాయము నొసంగిరి.

నేను పాఠశాలను దర్శించి కొంతవరకు ఆది హిందూ బాలుర చదువు సౌకర్యము నున్నట్లు చూచితిని. ఇచట సహాయమువలన ఆదిహిందూ జాతి సౌభాగ్యమును గాంచితిని. శ్రీ బాలముకుందు గారి ప్రోత్సాహమువలనను భాగ్యరెడ్డిగారి మార్గదర్శకమువలనను, ఇది నడచుచున్నది. మహాభారత రామాయణాది గ్రంథములయందున్న కథలు పునరుజ్జీవనము పొందుచున్నవి. వీరు ప్రవేశపెట్టియున్న పంచాయితి విధానము అగ్రజాతులవారు నేర్చుకొనదగినది. నేను భాగ్యరెడ్డి గారిని వారికి ప్రజలపైనున్న ప్రేమను, దేశముకొరకు పాటుపడుచున్నందుకును అభినందించు చున్నాను.

హైదరాబాదు సహకార సంఘ సభ

ఆహ్వాన సంఘాధ్యక్షులగు కొత్వాలు వేంకట రామారెడ్డి గారి

స్వాగతోపన్యాసము

౭౦ సంవత్సరములకు పూర్వము జర్మని దేశమునందు రెయిఫిసెన్ అనువాడు నొక గ్రామమునందు గ్రామవాసుల బాగోగుల కొరకై ఒక విధాన మేర్పరచునని ఎవరైన తలచియుండిరా? రాకెడేల్ చేత గ్రామ ధనస్వాముల కష్టముల కోర్వలేక ఒక చీకటి గదియందు తన స్వల్ప ధనముతో నొక సంఘము స్థాపించి కృతార్థులగుదురని తలంపబడెనా? ఈ పరస్పర సహానుభూతియు, ఆత్మైక్య మైత్రియు ప్రపంచమంతటను వ్యాపించి తప్పక ఫలితముగ నేడు మహా సహాయకారులైనవి. ౪౦ సంవత్సరములనుండి ఇతర దేశముల వివరాలు, కొత్తకులు, మొదలగువారు లాభము పొందుచున్న సహకారోద్యమము మన ప్రభువుగారు కూడ మన రైతుల మేలు కొరకు తమ రాష్ట్రమున వ్యాపింప చేయుచుండుటలో సంశయమేమి? మన రాష్ట్రమున ఈయుద్యమము ౧౫ సంవత్సరములనుండి నడుచుచున్నది. దేశీయులు లక్ష్యము పొందుచు ఈయుద్యమమును వ్యాపింప జేయుటకై కృషిసలుపుచున్నారు. ఈ కాలమున రెండువేల కన్న హెచ్చు సంఘములు స్థాపింపబడినవి. సభ్యుల సంఖ్య ౪౫ వేలు. మూలధనము ఒకకోటి ఇరువది యొక లక్షలు ౧౨౩౦౦ రూపాయలు. వైశాల్యమగు ఈ రాష్ట్రమున ఒకకోటి ౨౫ లక్షల జనులు ౨౧౭౦౦ పట్టణములు, పురములు పల్లెలయందుండు వారలలో ౧౫౦౦ గ్రామములు ౪౦ వేల ప్రజలు లాభము పొందుటచే ఈయుద్యమమువలన జయము కలిగినదని తెలుపవచ్చునా? తోడి రాష్ట్రములలో హైదరాబాదుకన్న హెచ్చు సంఘములు గలవు. ఎందరో వానివలన లాభము పొందుచున్నారు. వారి కార్యము మనకన్న ౨౦ సంవత్సరములకు పూర్వమే ప్రారంభించిరి. కాని ప్రభుత్వము వారి నిర్బంధమున్న సహాయమునకు తోడు ప్రజలు ప్రయత్నించి యుండిన ఇతర రాష్ట్రములకన్న మించి పోయి యుండెడి వారము. సాహుకారులు రైతుల కష్టకాలమున పీడించు విషయము మనందరికి తెలిసినదే. గ్రామములలో ఎక్కువ వేలకొలది రైతులు తమ పూర్వీకులు సంపాదించిన భూవసతులను గోల్పోవుచున్నారు. కార్య క్షేత్రాదుల సంరక్షణ కొంత వారికే తెలియకున్నది. ప్రపంచ మంతట అలుముకొని యున్న ఈ అంధకారమును పటాపంచలు జేయుటకొరకే సహకార సంఘమునందే శక్తిగలదు. ధనస్వాముల యొక్క మైత్రి కలిగించుటకు నాగరికులైనవారు ప్రజలకు ఈ యుద్యమమును వ్యాపింప జేయుట కర్తవ్యమై యున్నది. ఇప్పుడు స్థాపింపబడియున్న సంఘముల బాగుపడుట యందును, చెడుటయందును, ప్రభుత్వోద్యోగుల హస్తగతమై యున్నది. ఇంతవరకు గలిగిన అభివృద్ధియు ఉద్యోగుల వలననే. ఎచట నయిన లోపములున్న అవికూడ వారి వలనే.

మన ముందడుగు మన విద్యావంత ధర్మములలో ప్రధానమైనను కావలెను. ప్రతి సభ్యుడును ఉత్సాహముతో ఉద్యమ ప్రచారమునకై బాధ్యులైయున్నను ఇతర దేశములందీ కార్యము ప్రజల వలన నడుపబడుచున్నది. వారు దినదిన మెన్నియో నూతన సంఘముల స్థాపించుచున్నారు. కాని మనము ప్రభుత్వము వారిని నమ్ముకొని జీవితము గడపుచున్నాము. హైదరాబాదునందు సహకార కేంద్ర సంఘము స్థాపింపబడిన పిదప యెన్ని సంఘముల వారీ సంఘముతో సంబంధము గల్పించుకొనిరి? నానా రాష్ట్ర సహకార సంఘమునందు ౨౨ వివిధ దేశముల కేంద్రసంఘముల ప్రతినిధులు ౪౦ కోట్లకు సభ్యులను గలదు. మాంచెస్టరునందున్న ఇంగ్లండు కేంద్రసంఘమునందు ౧౨౦౦ కు పైగా సంఘములును, ౪౫ లక్షల సభ్యులును గలరు. ఈ సంఘములన్నియు ప్రజలే నడుపుచున్నారు. మద్రాసు, బొంబాయి, ఈ రాష్ట్రముల కేంద్రసంఘములతో ప్రతిసంఘమును సభ్యత్వము కలిగియున్నది. ఈ కేంద్ర సంఘము అభివృద్ధి చెందవలెను. మన రాష్ట్రమున సహకారోద్యమము ప్రబలజాలదు. జిల్లాలయందిప్పటికి రైతుల సంఘములయందు విద్యావిహీనులగు సభ్యులుందురు. కాని నగరమున విద్యాధికులగు పట్టణ వాసులుందురు. కనుక సంఘమును అభివృద్ధి నొందించుట సులభము.

దేశమునందీ యుద్యమము విద్యాధికుల వలననే విజయము గాంచును. ఇప్పుడు కాలము మించి లేదు. ప్రసంగము ప్రచారము గావించిన యీ యుద్యమము ప్రతిపురుషునికిని, స్త్రీకిని, సహాయకారిగ నుండును. హైదరాబాదు సంఘసభ్యులు తమ దృష్టి యీ విషయమునకు మరల్చిన మంచి ఫలితములు కలుగుటలో సంశయము లేదు. ప్రతి విషయమునందును రాజధానియే ముందుగనుక నిచట చక్కని పరిస్థితులేర్పడిన దేశమంతటను వ్యాపింపగలవు. రాజధానియందు మంచి ప్రచారమున్న జిల్లాలలో ప్రచారము చేయుట సులభము మరియు, వేదాంతము తప్ప మిగతి విషయము లన్నియు ఈ సహకార సంఘోద్యమము వలన పూర్తి కాగలవు.

దేశమునందలి ఆర్థిక పరిస్థితులు చక్కబడవలయునన్న ఋణము తీర్చుట వలననే గాదు. వ్యాపార సంఘములు స్థాపించుట ముఖ్యము. హిందూ దేశమునందీ విషయమున పాటుపడిరి. కాని తగు యుత్సాహము జూపనందున అవి విజయవంతములు గాకపోయెను. ఇంగ్లండు నందిట్టి సంఘములు చక్కగ పనిజేయుచున్నవి. హిందూస్థానమునందు అనుభవము లేనందున కష్టము కలిగినది. ఇప్పుడు మన రాష్ట్రమున కొన్ని పట్టణ సంఘములు వ్యాపారము చేయుచున్నవి. కొలది రోజులలోనే ప్రతిపత్తియందు సహకార సంఘము యొక్క నుపయోగములు తెలియగలవు. రైతులు, పరిశ్రామికులు సాహుకారుల ఉద్యోగి బాధలను తొలగించి సంఘసంబంధము గల్పించి కొనినపుడు మనము గర్వించదగును. కొన్ని సంవత్సరములకు కృషిసల్పిన జిల్లాలలోని ధాన్యములకు హైదరాబాదు మార్కెటు అగుటలో సంశయము లేదు. మూడు సంవత్సరముల ప్రయత్నము వలన లండను నగరమునందలి సంఘము మాంచెస్టరు సంఘమునకు సమానమయినది. కనుక ధైర్యసాహసములు ముఖ్యముగ గావలయును. ౧౮౬౪ లో ఇంగ్లండునందు రెండువందల వేల పౌండ్ల మూలధనముతో సుమారు ఏబది రెండువేల పౌండ్ల సరకులతో వ్యాపార మారంభించిరి. ఇప్పుడా సంఘమే ౭౨ లక్షల పౌండ్ల మూలధనముతోను, ౮౯ లక్షల సంవత్సర వ్యాపారముతోను, ౭౨ కోట్ల పౌండ్ల బ్యాంకు వ్యవహారముతోను ౧౧౬ లక్షల కర్మాగారములును, సుమారొక లక్ష పనివాండ్రను గలిగియున్నది.

ఒక రైతుయు, పరిశ్రామికుడును, పడిచిన తెచ్చిన ధనము వలన పంటలపైన సాహుకారులు వ్యాపారులు లాభము పొందగా వారు పొందవలసిన లాభము పొందజాలరు. అయినను భూముల విషయములలో, ఇంత వరకు ధనస్వాముల అధీనముగనే యున్నాము. కెనడా దేశమందీ విధముగనే జరుగుచుండెను. కాని రైతులలో పరస్పర సానుభూతి ప్రబలిన పిదప గోధుమల వ్యాపారమునకు పూనుకొనిరి. తత్ఫలితము నిపుడు ప్రపంచము కెనడా సంఘమునకు లోబడి యున్నది. వంగదేశమందలి జనపనార పండించువారును, బొంబాయి నందలి రైతులును, నిన్న మొన్నటి వరకు ధనస్వాముల దాస్యమున నుండిరి. వారు సహకార సంఘములు స్థాపించి వ్యాపారము నడుపుటచే ఎంతయో అభివృద్ధి పొందియున్నారు. ధనస్వాములీ సంఘముల విచ్ఛిన్నము జేయుటకు ప్రయత్నించిరి కాని, వారి మనోరథము నెరవేరలేదు. మొదట రైతులకును పరిశ్రామికులకును, కూడ వ్యాపారము జరుపుటలో కొన్ని కష్టములున్న మాటనిజమే. అయినను కార్యనిర్వాహకులకు ప్రభుత్వము తోడ్పడినచో లోటుకలుగదు. బొంబాయి ప్రభుత్వము వారిట్టి సంఘముల కార్థిక సహాయము జేయుచున్నారు. మన రాష్ట్రమున కూడ నిట్టి సంఘములు స్థాపింపబడి వ్యాపార సంబంధములు కలిగించుకొనవలయును.

ముప్పది రెండుకోట్ల జనసంఖ్యగల హిందూస్థానమునందు వ్యాపారము ధనస్వాముల హస్తగతమై యుండవలయునా. ఏనాటికి తమ వ్యాపారము నిలిపిన మనము మరల మాడవలసినదే. ప్రపంచమునందొక భారత దేశమే వ్యవసాయకుల దేశము గాదు. రుష్యాకూడ గలదు. ఇప్పుడా దేశమున ౨౧౬౩౦౦ సహకార సంఘ ధాన్యాగారములు గలవు. ౪౦ వేల సభ్యులు మొత్తము జనసంఖ్య అవసరములు పూర్తి జేయుచున్నారు. కనుక ఇట్టి సంఘముల వలన లాభముండదని చెప్పగలమా? హిందూస్థానమం దీయుద్యమము ప్రచారము పొందలేదు. ఇంతవరకీ ఋణముల గూర్చి యోచన జరుగుచున్నది. కనుక భారతీయులు మేల్కొని మత రాజకీయ విషయములందు పోరాడక ఈ సంఘములు స్థాపించి ఆర్థిక పరిస్థితులు చక్కబరచుటకు ప్రయత్నింతురు గాక! పిమ్మట పట్టణములు, పల్లెలయందలి ప్రజలు, సమానముగ లాభము పొందగలుగుదురు.

ప్రసంగాలు

II

సోదరులారా!

మా సభ్యుంలో గొప్ప సభ ఏరిగింది. అంతకముందు అప్పారాంటివారి [illegible] యథా ప్రకారంగా చేశాము. ఇంటి ఆయుతులో గలవి [illegible] ఉపన్యాసం యిచ్చినారు మా శ్రీశాస్త్రి గారు. [illegible] అలాంటి సస్త్రులు [illegible] సింహాసనం [illegible] మాశాస్త్రిగారు మాట్లాడి [illegible] ఆరంభించారు [illegible] మా అందరి [illegible] అనుభవం [illegible] మా అందరి అభిమానం [illegible] ఉండగా, [illegible] భాగ్యం [illegible] సంతోషం [illegible] సొసయిటీలో [illegible] ఎవరో [illegible] చేసిన [illegible]

[illegible] అనే [illegible] దేశం [illegible] ఎన్నో, [illegible] ఎన్నో, అన్ని సమాజాలు [illegible] దేశాన్ని [illegible] ఉన్నాయి [illegible] పత్రికలలో [illegible] కలిగించట [illegible] వ్యాకరణం [illegible] సముద్రంలో [illegible] తలనిండా అభిప్రాయములున్నా, [illegible] మాటలులేవు. [illegible] వ్యాకరణం [illegible] ఇప్పుడు [illegible] దాని కేం [illegible] వ్యాకరణం [illegible] ప్రకృతి సహజంగా [illegible] ఎంత [illegible] మీకు తెలిసిన సంగతే. [illegible] భాష Natural గాను Spontaneous గాను వుండాలన్నారు. అది Improvement కు [illegible] Improvement అంటే [illegible] వచ్చింది. అందరూ దానికై కష్టపడే వారే. ఎక్కడ చూచినా [illegible] అధికారాలు స్వతంత్రాలుగా వాటిని

టు అందరూ సమానులేనట ఎవరి గొప్ప వారికేనట ఒకరికి ఒకరు చెప్పకూడదట అందుకని Common Brotherhood లో వాళ్లంటు అంతా సమానమేనట గొప్ప అద్వైత అభిమానం వ్యాపిస్తోంది ఇటువంటి కోటితో ఏకభావం చేస్తే వస్తాయా! కష్టపడి సంపాదించాలి లేదా స్వతంత్రంగా నైనా రావాలి స్వతంత్రంగా స్వాతంత్ర్యం దొరికినా దాన్ని కాపాడుకునే తెలివుండాలి లేదా గుడ్డివాడి దీపం చూపినట్లే వుంటుంది నాపసనుందూ కాకపోతే ఏంలాభం? గొప్పదనం సంపాదించాలి ఒకరు యిస్తే రాదు ఉన్నది పక్కన పెట్టుకోవలిస్తే పోదు వారసత్వం క్రింద వచ్చిన ఎంతమంది పోగొట్టుకోలేదూ? దివాన్ ఎట్సెట్రాలు నాఖులు గాలేదూ! ఎన్ని కొంపలు కూలలేదు. ఎన్ని గొప్పకుటుంబాలు పోలేదు దైవ దృష్టి సరిగా లేకుంటే బ్రహ్మాండం అంతా ధ్వస్తమై పోతుందే కాబట్టి దైవ కృప సంపాదించాలి సామెతలు కమీ రాక ఉన్నవాడికే వుంటుంది లేనివాడి నుంచి వాడున్నది కూడా పోతుందట "To him that hath it shall be given from him that hath not it shall be taken away what he smeth to have" అని క్రీస్తుగారు బైబిలులోనే సెలవిచ్చారే కాబట్టి కష్టపడాలి మాటల్లో లాభంలేదు ఈ లెక్చరతో లాభం లేదు అర్థం చేసుకోవాలి అనుభవంలోకి తేవాలి అప్పుడు మిడిచూడాలి పైపై వేషాలతో యేమి లాభం? ఎముకలలో కూడా మరమ్మత్తు వస్తేకాని ఫలితం లేదు పుస్తకాలే కాని బుజ్జగింపులో చెరిన్నాడూ ఎం? వదిలేనారు అంతే లోకజ్ఞానం రామాయణం గాక మహా భాగవతంగాను శ్రీరామచంద్రుని చరిత్ర చెప్పి తేగాను. సీతామహాదేవి పాతివ్రత్య చరిత్ర గాక ప్రహ్లాదుని భక్తి ఈశ్వర విషయంగాను ఏ కథో నవలో టాపిక్ మాటలు పారాలు బాల్యంలోనే కాకిపిల్లి కథలు ఆరంభం బొట్టుపెట్టి కోపమింటో పోక ఒకర్ని చూసి ఒకరు ఆడకోడు కుంపటు వాసిన కట్టినట్లు యిప్పటి జీవన బట్ట తలలుకూడా వ్యాపించాయి ఎం దలో ఒక్కంటా తాపంతో మండుతుంటే పుస్తకొట్లు పట్టాలు వేషాలు కులాచారంగా బొట్టు పెట్టుకోవడం పాకగా వుండే వుండునట్టు దిద్దడం, అప్పిన మానివేయడం, మతంలో వుండే తేజస్సును స్వయం కృతంవల్ల త్యజించడం, దేవభక్తి లేకుండా నోటికి వచ్చినట్లు వదరు మాసిడా చెల్లు ఒక్కటే ఆది మెట్టవేదాంతాలలో అద్వైతం బోధించడం, ఎలాగ్యేసుంగలు నడి బాబయ్యలారా! అక్షరాల లో నాజూకు, అసలు అంతకంటే నాజూకులోకి దిగుతాయి, బుద్ధికి తగినట్లే అక్షరాలు, సంస్కృతం అర్థమవు కొంచెం అస్తుల తెగనమ్మి చదువుకొని ఉద్యోగాలు దొరకక దొరికినా పీనాట్లు తింటూ మొగవాళ్లు మొగాలు వెళ్లాడ వేసుకుంటూ ఎందుకొచ్చిందిరా బాబు ఈచదువు అనుకోవడం, మనకెందుకు తిప్పం దని నిట్టూర్పులతో, దేహబలం తగ్గిందని కట్టుకనటం లేదని ముక్కు అద్దాలతో మూల్గుచూ మొగాలు వెళ్లాడవేచి చివరకు పదియాపాయిల నౌకరికై వాదేనా

న్ని ఆత్మను బుద్ధిని పరువుతో గౌరవమును అమ్ముకొనుటకు సిద్ధంగావుండి ధరఖాస్తులతో ఆఫీసర్ల యింట్ల ముందర కచ్చేరీల ముందర ఘోరాయిచ్చి నిరీక్షించుచు బహు ప్రయాసతో కాశీవిశ్వేశ్వరుని దర్శనం అయినా అవుతుంది గాని యీ ఆఫీసరు గారి దర్శనం లభించటంమనే విచార సాగరంలో మునిగి చివరకు దర్శనం లభించగా నిచమవు సరిపోను టెక్నికలు చదువులో ఉత్తీర్ణులైన వారికే యిక్కడ యేమైనా Chances ఉంటాయి, వెళ్లిపో అనేసరికి కడుపులో రాయిపడి ప్రపంచంశూన్యంగా మారిపోతుంది „జీవితంపైన యిష్టంతగ్గుతున్నది ఇటువంటి చదువులు ఎంత చదివినా ఒకరిని అర్థి దేహీఅని యాచించడం" ఇంకా యెన్నోవున్నాయి వర్ణించడానికి వేళలేదు చిత్రగుప్తుడుగారు యిదివరకే తరాఖా దీశారు, మళ్లీవారి దృష్టిలో ఎవరూకాను గవర యిష్టం విరమించి తగ్గి దైవంతలిస్తే కల్గున్నాము! చిత్తగించండి ఓం శాంతిః శాంతిః శాంతిః

(అగస్త్యభ్రాత)

పరిశుభ్ర క్షీరముల ననేమి?

పాలు సామాన్య దృష్టికి మలిన రహితముగా నగుపడినవో వానిని గొనువాడు వానిని స్వచ్ఛమైనవని లెంచుచు పాలను పరీక్ష చేయుటుద్యోగికి నది స్వచ్ఛమైనవని భావించుటకు సామాన్యదృష్టి కగుపడు మలినము లేకుండుటయే చాలదు అతని దృష్టికి పాలు మలినమిళితము లుండకూడదు మలినము పాలక్రిందకూడ మలినమైనది తిరుని సంశయము కూడ కలుగకూడదు విషరహితమై యుండవలెను శారీరక కారణములను లేక అస్వస్థత మొదలగు యాటంకముల యెవలి పెట్టి పరీక్షించుముహో పాలు స్వచ్ఛమైనవని యనుటకు వి ఆరోగ్య వంతము అవుచె పిడకబడి బహిర్మలినము సుపుంటియైన వాని పై చెరకూడగు

మలినము పలువిధముల కూడ వచ్చును—పాలుపితికే వారి మలిన హస్తముల మూలమున, అతని శరీరముద్వారా, అతని వస్త్రములవలన, ఆవు శరీరముపై చేరిన మలినమువలన, చుట్టు ముట్టుగల యనారోగ్య పరిస్థితుల ద్వారా, పాలు పితుకు చెంబులు స్వచ్ఛము గా లేనందున, పాలు పితుకబడిన తర్వాత గమ్యస్థానమునకు చేరక పూర్వమే అవగా మలినము అవులను కట్టివేయు కొట్టమునందు పాలపై పడవచ్చును, చెంబులను శుభ్రపరచు స్థలములందు చేరవచ్చును, పాలు దూర ప్రదేశమునకు గొంపోవునవియైన రేల్వేస్టేషన్ యందు బాజారులలో, మార్గమధ్యమందు, పర్యవేక్షణ చేయువాడి గృహమందు చేరవచ్చును పైన వివరించిన ప్రతిపోటుయందును మాలిన్యము పాలలో మిశ్రము గాకుండునటుల జాగ్రత పడవలయును పాలలో మైల యున్నదని తెలిసికొనుట కెన్నియో శాస్త్రీయ విధానములున్నవి

౧ నయనములు —పాలపైనను పాలక్రిందను ఉన్న మలినము కొంతవరకు మన కంటికి కనబడును పాలపైబడిన మలిన మంతయు కనబడక పోయినను సామాన్యమైన పరీక్షకు నయనములు మిక్కిలి ఉపయోగకరములు. ఇంగ్లండులో ఆరోగ్య శాసనము ప్రకారము మలిన మిళితమగు పాలను విక్రయించిన వారు శిక్షార్హులు మనదురదృష్టవశమున నట్టి యేర్పాటులీ దేశమున జరుప బడలేదు.

౨. పాలను గాజు పాత్రలయందుంచి కొన్ని నిమిషముల పిదప చూచినచో పాత్రక్రింద మలినమున్న యెడల నదేరీతిగా నగుపడును అడుగుననుండుట ఏ పాత్రనుండి పాలుపోయ బడినవో ఆ పాత్రల యడుగున మలినము చేరుకొనును పాలస్వచ్ఛత తెలిసికొనుటకిదియును సర్వసాధారణ విధానమే

౩ ఒక వడపోత ద్వారా గాలిసహాయముతో పంపుమధ్య ప్రత్తి ఉంచి పాలనుపోసి దాని స్వచ్ఛతను పరీక్షించుట ఇదియును పైదానివలె మలినమును తెలుపుచేయును

౪ పాలను రక్షోత్పత్తియందు ఉపయోగించి వాని యందుగల మాలిన్య పరిశోధన గావించుట దీనికొరకు ప్రత్యేక యంత్రములు గలవు శాస్త్రజ్ఞులకు సర్వజన సామాన్యమున కీవిధానము నుపయోగము

ఇంగ్లండునందు ౧౯౨౨ లో నమలునందుతేబడిన శాసనము ప్రకారము పాలు నాలుగు తరగతులలో విభజింప బడినవి మొదటి తరగతి పాలకు రెండవ తరగతి పాలకు సూక్ష్మమైన వ్యత్యాసము మూడవ తరగతికిని నాల్గవ తరగతికిని కొంత భేదము కలదు శుభ్రముగా నుండుట నేర్పుకొనువరకు మనకా సూక్ష్మభేదములు మనసున కెక్కవు పాలయొక్క యావశ్యకత. వానియొక్క పారిశుద్ధ్యతచే కలుగు లాభములపై వ్రాయుటకిది స్థలము కాదు, మతియు నట్టి సమయముకూడ గలిగినదిది మనవారు ఇంగ్లండు మొదలగు దేశములవలె యంత్రములద్వారా పాలయొక్క శుభ్రత కనిపెట్టి వారనక్కరలేదు పాలపై మూతపెట్టి పాయ్యిక్రింద బూడిద యందయు వానిలో పడినను సహింపక కొనక త్రాగుట మనలో చాలమందికి అలవాటైనది ఇట్టి అపరిశుద్ధ పదార్థము అను వాడకుండిన చాలును పైన వివరించిన ౧, ౨ యందు వివరించిన సామాన్య విధానముల నుపయోగించిన ప్రస్తుతము చాల శుభసూచకము

నిర్బంధ వివాహము

గత సోమవారమునాడు హైద్రాబాదు ఇసామియాబజారు సేవకదాసు మందిరమున నిర్బంధ బ్రాహ్మణ వివాహమొకటి జరుపబడెను వధూవరుల నామములు సరోజిని, మాధవరావులు, వధువు పదునాలుగు సంవత్సరములు గలిగి అందముగా యుండెను వరునకు ఏబది సంవత్సరములు గలిగి కామమున్నా చాయన గడ్డము లేక ముఖవికారముగ యుండెను వరుడు ముసలివాడే గాక బీదరికము యందుండి వంటవానిగా పనిచేయుచున్నట్లు తెలియు చున్నది ఆతనికిదియే మొదటి వివాహము అతని అనందమునకు మేరలేదు

అబాలిక తండ్రి లేకపోవుటచే తల్లిసంరక్షణ యందుండెను తల్లి బెంగుళూరునందు ఉపాధ్యాయినిగా మున్నది రూపాయల వేతనము మీదనున్నట్లు తెలియుచున్నది ఆమెకు సమాయలు లేకున్నను ధనముగడించి సుఖంపదలచి అమ్ముద్దు బిడ్డను రెండువేల రూప్యములకు అయిష్టముగా నున్నను ఒకకురూపికి అంటగట్టి శాశ్వత దాంపత్య దుఃఖమునకు మూలమగుచున్నది ఆమె విద్యను ఈవిధముగా పరిణమింపజేసి నందుకొంతయు విచారింప వలసి యున్నది

వధువు అయిష్టముగా నుండుటయే కాక దీనవదనయై, చూచు వారలకెల్లరకును జాలిగలుగునట్లుగా, కల్లని చేసుకొనుచు దుఃఖింపుచుండెను. చూచిన పెద్దలందరు జాలి గొన్నను ఏమియు చేయజాలక పోయిరి. శుభమనుచు మంగళధ్వనులు వినపడ్చుచుండగా వారిని దూషించిన వారేగాని సంతసించిన వారిని నొక్కడిని గానము అవా? ధనమెంత సాహసకార్యము నరించెను?

(భిక్షు విశేఖరి)

బాగుగా సోచించుడు! బాగుగాపరీక్షించుడు.

సులోచనములు.

మన శరీరమునకు మొదటి అలంకార మక్షు వేది. ఈ సంగతి మీ రెప్పుడైన సోచించితిరా? అక్షివ్యాధి వస్తువు రోగ నివారణకై దోష నివారణకై గాంచుట అనుకు దొల్లయలకు పిరదమే గదా.

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం"

కన్నులు! కన్నులు! కన్నులు!

అవి మీయొక్కతెలంత హోతు భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండి నను చాత్సారము పుండినుంచుండి అనేకరకము వలన పోవుట, పోటు; నిరు కారుట మొదలగు రోగము లను నివృత్తించు మందు యెద్ది? ఈ రోగములందు ప్రమాణ చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద స్వజరాశ్లతో దొరకును.

రావల్ సులోచనములు కంపెని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

జగత్ప్రసిద్ధి కెంపెని రిజిష్టరు చేయబడినది.

కామినియా నూనె.

ఉష్ణప్రదేశములకిది అమోఘమైన వాసనద్రవ్యము. ఇది వెంట్రుకలు ఊడిపోకుండ కాపాడును, వాటిఅభివృద్ధిని, సొగసును హెచ్చించును. శైత్యము గలుగు మంటను పోగొట్టును. బట్టతలను మాన్పును. రంగుమారిన వెండ్రుకలకు మామూలురంగు నిచ్చును.

దీనియందుగల మనోహరమైన సువాసనగలదు. ఉపయోగించిన తరువాత మెదడుకు ఉత్సాహమును, చల్లదనమును మంచియోచనను గలిగించును.

హెచ్చరిక:— కామినియానూనె ప్రతి పట్టణ మందును, గ్రామ మందును, ప్రతి నాగరికతేరుల దుకాణములలో దొరకును. ఇతర తక్కువ రకపునూనెల నిచ్చి "ఇది సరసము. శ్రేష్ఠమైనది" అని వర్తకులు చెప్పుదురు. మీరెట్లు మోసపోకుడు. ఎప్పటికిని కామినియా నూనె తప్పమరేదియు వాడకూడదని స్థిరపరచుకొనుడు.

సోల్ ఏజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండు కెమికల్ కంపెని

285, జుమ్మామసీదు మార్కెట్టు,

బొంబాయి

సోల్ ఏజంట్లు.—

పూర్ణదాస్ రంఛోడుదాస్.

చార్ మినారు.

హైదరాబాదు

ఉత్తమ గ్రంధములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకు చుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

మాతసంహిత—పట్టమెట్ట సోమనాథకవి	వెల	౨-౦-౦
(౫౫౦ పుటల హెచ్చు గ్రంధము)		
బ్రహ్మోత్తర ఖండము	,,	౧-౫-౦
షట్చక్రవర్తి చరిత్రము ప్రాఘక విమల్ల రెడ్డిక వి	వెల	౧-౧-౦
పద్మ పురాణము	,,	౧-౦-౦

వెలలన్నియు కల్దాగులే.

పలయువారి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపుబజారు హైదరాబాదు దక్కన్

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్నికూర గాయల పుష్పపిత్తనము అమ్మెదము. మొలకలగూర్చి అర్జులను పెరుకొనెదము. తోటలు వేయువిధములు తెలిపెదము. అన్ని విత్తనముల వృత్తుల గూర్చి సలహాలిచ్చెదము. వెలలు వెలుప్రపట్టిక పుచిత ము.

ఎం.ఆర్. సిద్ధరామయ్య ఎఫ్.ఆర్.ఎచ్.ఎస్.(లండన్)

తోటవ్యవసాయ నిపుణుడు.

హాయినిస హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

కలెక్టర్ ఆఫీసు సమీపము,

౧౩౦. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"

యొక్క

హిందూ దేశమంతట మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోకుల్దాసు మాల్జీ

౫౧౨ తావారలీస్ట్రీటు

సికింద్రాబాదు (దక్కన్.)

రబ్బరు స్టాంపులు

మావద్ద అన్నివిధముల రబ్బరు స్టాంపులు మేలైనవి చాల చౌక ధరలకు తయారు చేయబడును నమూనాల పట్టిక ఉచితము.

ముజఫర్ కంపెని, రబ్బరుస్టాంపు మేకరు,

సెయింథిరేసాబరు సమీపము, మార్కెటు రోడు,

హైదరాబాదు.

మిడిలు

తరగతి తెనుగు సనాతన ధర్మము.

ము రాష్ట్రమందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంథము. వెల. 1-0-0

సనాతన ధర్మ పీఠిక ,, 0-1-0

మాలికలు (చిత్రకథలు) ,, 1-0-0

ముద్దుల వెంకటసుబ్బయ్య,

ఒమ్మంగొలు (నిజాం).

రెడ్డికులనిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును గోలకొండసంస్థానాధీశ్వరులును శ్రీ రాజా రామేశ్వరరావు బహద్దరు గారు బహూకరించు వ్యయముచేసి శ్రీమహాకవి శాస్త్రి చేమకూర కవుల శతావధానుల శ్రీమాన్ చెన్నపురి వెంకట కృష్ణ కవి, పటికోంటపూడి విద్వత్కవిసార్వభౌమ వివిధ ప్రాచీన గ్రంథములలో రెడ్డిశబ్దము ప్రయోగములు నిర్ణయించి వ్రాసినది ముద్రింపబడినది. వలయువారికి క్రింది విలాసమునకు వ్రాసిన పరకరమైన వెలకు కి. ౧. ఇవ్వ బడును.

గోలకొండ ప్రెస్

త్రూపు బజారు,

హైదరాబాదు దక్కన్

ఉచితము

జడికంటి రామశాస్త్రిమూ. వెల ౨ అణాలు

గ్రంథాలయోద్యమము. ,, ౨ ,,

ఈ పుస్తకములు ౨ అణా పోస్టేజి స్టాంపులు పంపువారికి ఉచితముగ పంపబడును. కొన్ని ప్రతులు మిగిలియున్నవి త్వరపడుడు.

గోలకొండ ప్రెస్

హైదరాబాదు.

బైజునాథ్ అండు కంపెనీ.

రెసిడెన్సీ రోడు, హైదరాబాదు (దక్కన్).

మా వద్ద అన్ని విధముల విద్యుచ్ఛక్తి సంబంధ సామానులు, మోటరులు, బాగు చేయబడును మోటారు బ్యాటరీలు మాపు స్థానములో గలవు ప్రాతవి మాపు బాగు చేయబడును బ్యాటరీ చార్జింగునకు ప్రత్యేక పరికరములు, యంత్రములుండుటచే ౨౪ గంటలలో వ్రాసి చేసి యిచ్చెదము. విద్యుచ్ఛక్తి పనులు నిపుణులగు మిస్టర్ క్రేజరు చక్కగ చేసి యిచ్చెను మిస్టర్ మోతీసింగ్ పెయింటింగ్ పని బాగుగ చేయును.

ఇతరమిషీనులు కూడ మరమ్మత్తు చేయగలము

REG No N. 45. REG No. M. 2185

గోలకొండ పత్రిక

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి ప్రతిక ౦-౧-౬

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.